# సృష్టికేతనం

## దీర్ఘకవిత



శైలజామిత్ర

## సృష్టికేతనం

ప్రతి రోజూ ప్రపంచం
మండుతున్న వృక్షమయితే
గూటికోసం, కూడుకోసం ఎక్కడికెళ్ళాలి?
ప్రతి చోటా నడుస్తున్న ఆత్మలే ఎదురైతే
ఎంతకాలమని మనుషుల్ని వెదకాలి?

జనగళంలో మానవత్వం ఘనీభవిస్తోంది
స్పర్శజ్ఞానం సమాజ దాహంలో కొట్టుకుపోతోంది.
కన్నీటి వరదల్లో
కడు పేదరికం పక్కలు పరుచుకుంటోంది.

ఎన్నిసార్లు గమనించినా
కరుడుగట్టిన హృదయాలను పలకరించేందుకు
పాతేసిన మెదడును ఉపయోగించుకునేందుకు
ఒంటిపై మొలిచేవి గడ్డిపూలే మరి!

మౌనాన్ని చేధిస్తూ మరణాన్ని శాసిస్తూ
దేశం గోడల్ని దాటి దేహ శిఖరాల్ని కూలదోస్తుంటే
గెలుపు కోసం ప్రాణాలు
పారిపోయే దిశగా ప్రయాణిస్తుంటే
గుండెలన్నీ విధ్వన్నవాలై
పడిపోయి, చెదిరిపోయి, ఓడిపోయి
చివరకు విస్మరణ గుణాల ఆనవాళ్ళని
మిగుల్చుకుంటున్నాయి!

ఎక్కడికి వెళ్లినా గో'దారులే'
ఎవరికి తెలిసిన భాషలో వారితో మాట్లాడుతూనే
వుంటాయి
జీవన సమూహంలో ఏకాంతంగా మిగిలుతామనే
మీమాంశలో మిగిలేది ఒకే ఒక జ్ఞాపకం! అదే స్త్రీ తత్వం!

ఆదర్శాలు అల్లంత దూరాన ఆనవాళ్ళైతే
దగ్గరకొచ్చిన ఆనందాలు
అందని అలల్లా దూరంగా పారిపోతుంటాయి
అయినా ఆమె నిరంతరం మాట్లాడే మౌనం!

## సృష్టికేతనం

ఎన్ని చవి చూసినా స్త్రీ ప్రతిమ
ఏ చెట్టు మొదట్లోనో శిలగా ఉండి తీరాల్సిందేనా!
తానుకూడా ఒక మనిషిననే చేసే ప్రయాణంలో
మనసును మాత్రం ఒక గోడకు వేల్లాడదీయాల్సిందేనా?

సరస్సులో కావాల్సిన నీళ్ళుంటేనే
సూర్యకాంతులు పడి తళతళలాడతాయి
దయ లేకున్నా,త సమాజంలో సత్తువ ఉంటేనే..
స్వరాలు సుమధుర సంగీతం వినిపిస్తాయి

ఇన్ని మాట్లాడుతున్నా
ఇక్కడ హృదయానికి ఇళ్ళులేవు కదాని
ప్రశ్నించుకుంటే తగలపడిపోయిన గుడిసెల్లా
శరీరానికి నిష్క్రమణ తప్ప మరేదీలేదనే
సమాధానమే ఉద్యమిస్తోంది.. !

అనురాగంపై పరుచుకునే అనుమానపు నీలిరెక్కలు
కనిపించని మనిషి రెండో రూపానికి మూతలాంటిది
ద్వేషబీజాలు కత్తులై వెలసినా ఆర్తినయనాలు చేసే సందడి
హృదయ ద్వారాలకు నగిషీల్లాంటివి!

అయినా మన పిచ్చిగానీ
ఇంకా ఇక్కడ నీతికి చరిత్ర మిగిలివుందా?
అవసరాల కొంగుల చాటున ఆవిరయిపోతోందా..?
అన్యాయాల ఆనందంలో అంతమయిపోయిందా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Srushti+Ketanam**

* * *